

ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి 6లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 19 ఏప్రిల్, 2024 | పేజీలు : 6




## రికవరీ చేస్తారా.. కేసులతోనే సరిపెడతారా..?

గతంలో కేసులు నమోదైన మిల్లుర్ల నుండి గింజకూడా రికవరీ చేయని అధికారులు

కోర్టు పరిధిలో విచారణలో ఉందంటూ కుంటి సాకులు

అమ్యామ్యల కోసమే అధికారుల హడావుడి అంటూ విమర్శలు



### విశ్రాంత ఉద్యోగుల వైద్య ఖర్చులు వందశాతం

## ప్రభుత్వమే భరించేందుకు కృషి

కోదాడ నియోజకవర్గంలో వైద్య, విద్య సదుపాయలు కల్పిస్తాం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ:** విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు ప్రధానంగా హెల్త్ కార్డులను వందశాతం వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించే విధంగా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేసిందన్నారు.

తరువాయి 2లో

మెయిన్‌లో...




## ‘తిరగబడ్డ పులిబిడ్డ’ సామాజిక గీతావిష్కరన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పాటను గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరగబడ్డ పులిబిడ్డ సబ్బండ వర్గాలకు బహుజన రాజ్యం కోసం భారత రాజ్యాంగాన్ని నిర్మించి అందరికీ స్వేచ్ఛ సమానత్వాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్‌పై ఇలాంటి పాటలు చిత్రీకరించడం గాయకుడు చలం పాండురంగారావు మహనీయుని పాటలను ప్రజల ముందుకు తీసుకురావడం అభినందనీయమన్నారు. వెలివాడలో పుట్టిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొంది అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్ల పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా చట్టసభల్లో అందరికీ అవకాశాలతో పాటు సమాన న్యాయం, అంటరానితనం రూపుమాపడం కోసం తన కుటుంబాన్ని పక్కనపెట్టి రాజ్యాంగ రచన కోసం ఆయన చేసిన కృషి అమోఘమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు అంబేద్కర్ పాటలతో పాటు సమాజ మార్పు కోసం మరెన్నో చైతన్యవంతమైన పాటలను ముందుకు తీసుకొచ్చి సమాజ మార్పు కోసం తన వంతుగా కృషి చేయాలని అన్నారు. సమాజంలో సమాజ స్పృహ కలిగి ఇలాంటి వారు ముందుకొచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గతంలో 10వ తరగతి విద్యార్థులు కూడా మంచి ఫలితాల కోసం స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. కుల మత బేధం లేకుండా మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఆదర్శమూర్తి తిరగబడ్డ పులిబిడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గుండాల అజయ్ కుమార్, కొట్టం శ్రీనివాస్, చలం చింటూ తదితరులు పాల్గొన్నారు.




## నీటి ఎద్దడిని నివారించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో నీటి ఎద్దడిని నివారించి ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం కొరుటూరి శీను అధ్యక్షతన నిర్మించగా ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎండాకాలంలో ఉపాధి కూలీలకు నీడలు అందుబాటులో ఉండడానికి టెంట్లు ఏర్పాటు చేయాలని, కూలీలకు నీళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వాడవాడకు తాగునీళ్లు అందించేలా కృషి చేయాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పరిరక్షణ కూలీలకు 10 గంటల వరకే పని చేయించే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. కూలీలు ఎండాకాలంలో విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని అందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె వెంకట య్య,బీరయ్య, శ్రీశైలం, ఆంజనేయులు, పరశురాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ నోరు అదుపులో పెట్టుకోవాలి

## మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం / నల్లగొండ ప్రతినిధి:** నిఖార్సయిన ఉద్యమకారున్ని.. ఫైటర్‌ను.. ప్రజల కోసం ఎన్ని సార్లు అయిన జైలుకి పోయే దమ్మున్న నాయకున్ని నన్ను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదని వారికి నడిమంతరపు సిరి వచ్చి కింద మీద ఆగడం లేదు.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేక పోతే ప్రజలతో తరిమికొట్టిస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలో బిఆర్‌ఎస్ నేత సందినేని జనార్ధన్‌రావు అంతిమయాత్రలో పాల్గొని అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ జిల్లా రాజకీయాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు బ్రోకర్లు అనే పేరుందని విమర్శించారు. నల్లగొండ జిల్లా అన్నదాతలను మోసం చేసి, సాగర్ నీళ్లను ఆంధ్రాకు అమ్మి అప్పటి దివంగత సిఎం వైఎస్‌ఆర్ వద్ద ముడుపులు తీసుకున్న వెదవలు అని ఘాటుగా విమర్శించారు. వీళ్ల వైఎస్ ఆర్ ఇచ్చిన బిక్షతో బ్రతికినోళ్లు కెసిఆర్‌పై అవాక్కులు చవాక్కులు మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే పదవుల కోసం సిఎం రేవంత్‌రెడ్డి బండ్లను తూడుస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఉంటూ మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపికి ఓటెయ్యాలని చెప్పిన దగా కోర్ కోమటిరెడ్డి ఆగ్రర్భ శ్రీమంతుల్లాగా బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బ్రదర్స్ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజల ముందు బండారం బయటపెడతానని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్‌ఎ కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, మాలే శరణ్యారెడ్డి ఉన్నారు.

# పార్లమెంటు సమరానికి నామినేషన్ల స్వీకరణ

## మొదటి రోజు నలుగురు అభ్యర్థులు, ఆరు సెట్లు దాఖలు





**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ లోక్‌సభ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. మొదటి రోజే నలుగురు అభ్యర్థులు 6 సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను స్వీకరించారు. నామినేషన్ దాఖలు చేసినవారిలో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరుపున మాదగోని శ్రీనివాస్ గౌడ్, స్వతంత్ర అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్, సోషలిస్టు పార్టీ (ఇండియా) తరుపున రచ్చ సుభద్రారెడ్డితో పాటు ప్రజావాణి పార్టీ నుంచి లింగిడి వెంకటేశ్వర్లు పార్లమెంటు ఎన్నికల అభ్యర్థిగా తమ నామినేషన్‌లు దాఖలు చేశారు.

# సిఎం కలిసిన వెంకటయ్య



**ప్రజాపక్షం / దేవరకొండ:** ఎంఆర్‌పిఎస్ టిజి వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఆర్‌పిఎస్ టిజి రాష్ట్ర నాయకత్వం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని విధాలుగా దండోరా సంఘానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎన్నికల నియమావళికి లోపడి నడుచుకోవాలి

## సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే



**ప్రజాపక్షం / సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో రాజకీయ పార్టీల అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, పౌరులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే గురువారం ఒక ప్రకటనలో అన్నారు. అనుమతులు లేకుండా ఎవ్వరూ కూడా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని హెచ్చరించారు. నామినేషన్ల కేంద్రాలు నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా నిఘా కట్టుదిట్టం చేశామన్నారు. ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసి, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

**రోడ్డు ప్రమాద మరణాల్లో యువకులే అధికం:** రోడ్డు ప్రమాదాల్లో యువకులే అధికంగా ఉంటున్నారని, వారి పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల దృష్ట్యా తల్లి దండ్రులు పిల్లలు మోటార్ సైకిళ్లు ఇవ్వొద్దన్నారు. రోడ్డు ప్రమాదాల్లో 91 మంది మరణిస్తే వారిలో 40 మందికి పైగా 35 సంవత్సరాల లోపు యువకులే అధికంగా ఉన్నారని చెప్పారు. యువకులు సరదా కోసం వాహనాలు నడపడం, వేగంగా వెళ్లడం, రైడ్స్ నిర్వహించడం వాటికి దూరంగా ఉండాలన్నారు. వాహనాలు నడిపే వారు ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారులు లైసెన్స్, వాహనాలకు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

# పోలీసులకు సవాల్‌గా మారిన చైన్ స్నాచర్లు

## గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న దొంగలు

**ప్రజాపక్షం / మోటకొండూర్:** మోటకొండూరు మండలంతో పాటు చుట్టు ప్రక్కల మండలాలలోని గ్రామాలలో చైన్ స్నాచర్లు వరుస దొంగతనాలతో పోలీసులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు ఎన్నోసార్లు హెచ్చరించినా ఆదరణ లేక పోయేసరికి దొంగలు అదునుగా భావించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో దొంగల గురించి పోలీసులు సోషల్ మీడియాలో, సామాజిక మాద్యమాలలో, ఆటోలలో మైక్‌లతో అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ, రాత్రివేళలలో విస్తృతంగా గస్తీలు చేస్తూ, యువకులతో గ్రూప్‌లుగా గస్తీలు చేయిస్తున్నప్పటికీ దొంగలు అక్కడక్కడ దొంగతనాలకు పాల్పడడంతో మండల, జిల్లా పోలీసు యంత్రాంగానికి సవాలుగా మారింది. ఇటీవల కాటేపల్లిలో దొంగలు పడి పుస్తేలతాడు ఎత్తుకెళ్ళిన ఘటన మరువకముందే దిలావర్పూర్‌లో దొంగలు హల్చల్ చేయడం గమనార్హం. సోమవారం అర్థరాత్రి దిలావర్పూర్‌లో ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న తాటికాయల అనిత మెడలోనుండి పుస్తెలతాడు గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. అయితే ఆ గొలుసు రోల్డ్‌గోల్డ్ కావడంతో బాధితులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని డిసిపి రాజేష్‌చంద్ర పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ యం. తేజంరెడ్డి మాట్లాడుతూ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వమే భరించేందుకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ వైద్యశాలలో కార్డుల ద్వారా ఉద్యోగులు ఉచిత వైద్యం పొందలేకపోయారని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల వైద్యం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రితో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వంతో సమావేశం నిర్వహించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కోదాడ నియోజకవర్గంలో వైద్య, విద్య రంగాలను వందశాతం అభివృద్ధి చేస్తామన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులన్నింటిని పనిచేసే విధంగా పునఃనిర్మాణానికి కృషి చేస్తామన్నారు. తాను మంత్రిగా మరమ్మతులకు గురైన శాంతినగర్ లిఫ్టు ఇరిగేషన్‌కు ఐదుకోట్లు, రెడ్లకుంట లిఫ్టు ఇరిగేషన్‌కు 40 కోట్లు మంజూరు చేశానని గుర్తు చేశారు. ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి ఇటీవల పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో, రోడ్ల భవనాల శాఖ మంత్రి వెంకటరెడ్డితో కోదాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతరామయ్య మాట్లాడుతూ మా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రఘువీర్‌రెడ్డి గెలుపుకు పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో కోదాడ ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, అమృతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడువులోపు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ:** పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనే ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం12 ను సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు. 22 తర్వాత సమర్పించే ఫారాలు పరిగణనలోకి తీసుకోబడవని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్‌పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.లోక్‌సభ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఇదివరకే ఉద్యోగులు వారి పేర్లను, ఇతర వివరాలను సమర్పించిన వారందరూ తక్షణమే ఓటరు గుర్తింపు కార్డు, డ్యూటీ ఆర్డర్ ఇతర వివరాలతో ఫారం 12డిని సమర్పించాలని అన్నారు. హోమ్ ఓటింగ్‌లో భాగంగా వృద్ధులు, వికలాంగులు, అత్యవసర సేవలు అందించే వారికి ఫారం 12డిని, అదేవిధంగా ఎన్నికల విధులలో ఉండే అధికారులు, సిబ్బంది, పోలీసులు, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు, వివరాలను సమర్పించాలని, ఈనెల 22లోగా వీటిని సమర్పించాలని ఆమె పునరుద్ఘాటించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి రాజ్యలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి, జిల్లా ఎన్నికల శిక్షణ రిసోర్స్ పర్సన్ తరాల పరమేష్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎండల తీవ్రతతో ఉపాధిహామీ పనుల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

## వైద్యాధికారి లక్ష్మి ప్రసన్న



**ప్రజాపక్షం/అనంతగిరి:** వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం పది గంటల లోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లాలని వైద్యాధికారి లక్ష్మి ప్రసన్న ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని పాలవరం, పాలవరం తండా, చనుపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులు చేస్తున్న ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఎండలో ప్రజలు పనులు చేయడం వల్ల శరీరంలో చెమట ద్వారా డిహైడ్రేషన్ జరుగుతుందని, తద్వారా వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉందని, పనులు జరుగుతున్న చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు తరచుగా నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై దొరికే పానియాలు తీసుకోవద్దని అన్నారు. గ్రామ పంచాయతీలోని ప్రతి అంగన్‌వాడీ, ఫీల్డ్ అసిస్టెంట్, రేషన్ డీలర్లు, ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు దొరుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు సైదమ్మ, ఉమా, సుజాత, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రజిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి స్తూప దేవాలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలోని రామకోటి స్తూప దేవాలయంలో గురువారం గీతా యజ్ఞం, అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కన్వీనర్ పారేపల్లి శ్రీనివాస్, తేలుకుంట్ల శ్రీనివాస్. సోమవరపు రాజేశ్వరరావు, గుడిపాటి సత్యనారాయణ, బండారు వెంకన్న, వనమా మనోహర్, నాల వెంకటేశ్వర్లు, మేడం విశ్వ ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరో తరగతి చదువుకునే విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల గురుకుల పాఠశాలలో తరచూ ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం లేదని, ప్రభుత్వాధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని అన్నారు. గతంలో ఇదే భువనగిరి గురుకుల పాఠశాలలో ఇద్దరు అమ్మాయిలు




చనిపోవడం జరిగిందని అది మరువక ముందే సూర్యాపేటలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. వీటి అన్నింటికీ కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని ఇది ప్రభుత్వం చేసిన హత్యే అని మండిపడ్డారు. చనిపోయిన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళాలు

**ప్రజాపక్షం / ఆత్మకూర్ (ఎం):** మండలంలోని కూరెళ్ళ గ్రామంలో దేవాలయ పునర్నిర్మాణానికి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విరాళ సేకరణ చేశారు. గూడ పరమేశ్వర్ రూ.2,16,000, దోర్నాల నరసింహారెడ్డి మంజుల చిట్యాల వాస్తవ్యులు రూ.లక్ష 16,000, గూడ జగదీశ్వర లక్ష 16,000, ఇరుకుల్ల శ్రీనివాసులు రూ.51,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు మోతే యాదగిరి రెడ్డి, సలహాదారుడు భాషబోయిన ఉప్పలయ్య, ఇరుకుల్ల శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఎరుకల స్వామి, భాష బోయిన సత్యనారాయణ, రాములు, కూరెళ్ళ రమేష్, ఘనగాని శీను, సుధగాని రమేష్, భాషబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడికీ....

**ప్రజాపక్షం / ఆలేరు :** ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న దుర్గమ్మ గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన పూజారి బాబు రూ.25 వేల విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదగాని సతరాజయ్య, సీత శ్రీహరి, విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య, అంగడి బిక్షపతి, రామచెర్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం / బొమ్మలరామారం :** మండలంలోని తిమ్మాపురం రామాలయ దేవస్థాన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవస్థానం కమిటీ చైర్మన్‌గా కూర ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల హక్కుల సాధనకు ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం / ఆలేరు :** రజకుల హక్కుల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామపంచాయతీ ఆవరణంలో వారు మాట్లాడుతూ ఎంపీసీలుగా ఉన్న రజకులను ప్రభుత్వం ఎస్సీలుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. బాపూజీ రజక సహకార సంఘం అధ్యక్షునిగా మామిడాల బాల మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఐలయ్య, మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ రాజు, నాయకులు వెంకటేశ్వరరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 21న వాసవి నిత్యాన్నదాన సత్రం, వృద్ధాశ్రమం ట్రస్ట్ ప్రారంభం

**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** ఈ నెల 21 వాసవి నిత్యాన్నదాన సత్రం, వృద్ధాశ్రమము ట్రస్ట్ ప్రారంభం కానున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ తెలిపారు. గురువారం వడాయిగూడెం గ్రామ శివారులో ఉన్న ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయ మహా పుణ్యక్షేత్రం సమీపంలోని భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ సురేంద్రపురి వద్ద శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం, వృద్ధాశ్రమము, వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, నూతన భవన ప్రారంభోత్సవం ఈనెల 21న త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పరమ పవిత్ర కరకమలములచే నూతన భవన ప్రారంభోత్సవం జరగనుందని, ఈ ప్రారంభ మహోత్సవం అనంతరం శ్రీనివాస కల్యాణ మహోత్సవం వాసవి నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమము ట్రస్ట్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ తెలిపారు. ప్రారంభమైన వెంటనే నిత్యాన్నదాన సత్రము భక్తులకు అందుబాటులోకి తెస్తామని, యాదాద్రి దైవ క్షేత్రాన్నికీ విచ్చేసే ఆర్యవైశ్యులకి వసతి, నిత్య అన్న



దాన సదుపాయం కల్పిస్తామని తెలియజేశారు. ఇందులో 360 మందికి అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతిష్ఠ కార్యక్రమాలని ఈనెల 19 నుంచి గణపతి ప్రార్ధనతో మొదలు కావడం జరుగుతుందనీ, ఈనెల 21న ఉదయం కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పరిపూర్ణానందగిరి స్వామిచే జరుపబడుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రాణప్రతిష్ట, నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమము, భవన ప్రారంభోత్సవ కార్యక్రమాని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రముంలో వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, కోశాధికారి చీల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు మంచాల ప్రభాకర్, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ అధ్యాయానికి తెరలేపిన భూదాన్ ఉద్యమ నేల పోచంపల్లి

### గ్లోబల్ గాంధీ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రపంచ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయానికి తెరలేపిన పవిత్ర నేల పోచంపల్లి అని గ్లోబల్ గాంధీ ఫ్యామిలీ వినోబా సేవ సంస్థ చైర్మన్ రాజేందర్ రెడ్డి అన్నారు. భూదానోద్యమానికి నాంది పలికిన ఏప్రిల్ 18ని పురస్కరించుకుని ఆయన పట్టణంలోని టూరిజం పార్కులో గల ప్రథమ భూధాత వెదిరే రామచంద్రారెడ్డి, భూదానోద్యమ సృష్టికర్త వినోబాభావే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిగ్గా ఏప్రిల్ 18, 1951 రోజున ఈ ప్రాంతంలోని జువ్వి చెట్టు కింద ప్రథమ భూదాత రామచంద్రారెడ్డి,వినోబాభావే గారి ద్వారా భూదానోధ్యమానికి నాంది పలికిన పరిస్థితులను ఆయన గుర్తుచేసుకొని వారి త్యాగాలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం భూమి సాగు



చేసుకుని బ్రతికే వారి జీవితాల్లో వెలుగులు చూడాలని ఉద్దేశంతో అడగగానే 100 ఎకరాల స్థలాన్ని దానం చేసి చరిత్రలో మొదటి భూదాత నిలిచిన రామచంద్రారెడ్డి కీర్తిని చరిత్ర మరవదని అన్నారు. త్వరలోనే చేనేత పరిశ్రమ పూర్వవైభయం కోసం ముఖ్యమంత్రిని కలిసి క్లస్టర్లను ఏర్పాటు చేయాలని కోరుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల గణేష్, గుణిగంటి మల్లేష్ గౌడ్, కొయ్యడ నరసింహ, సార బాలయ్య కర్నాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వడపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఓపి 110 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 25 మందిని రిఫర్ చేశారు.



వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు, దస్తగిరి, రంజిత, రమ్య, సౌమ్య, నర్స్ భాగ్యశ్రీ, మార్కెటింగ్ ఇన్చార్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం / ఆత్మకూర్(ఎం):** మండలంలోని కూరెల్ల గ్రామంలో కాకతీయ కాలంనాటి ప్రాచీన శివాలయం రామాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభములు నవగ్రహ విగ్రహాలు ప్రతిష్టాపన కార్యక్రమ నిర్వహణ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాషబోయిన ఉప్పలయ్య, భాషబోయిన పాపయ్య, గుండా బాలాజీ, మోతి యాదిగిరిరెడ్డి, ఎరుకల స్వామి, భాషబోయిన సత్యనారాయణ, కూరెల్ల రమేష్, భాషబోయిన రాములు, గుండ భద్రయ్య, కందుల సంతోష్, సుదగాని శ్రీహరి,వేముల బిక్షం, మారుపాక ముత్తయ్య, గడ్డం అశోక్, దొంతరబోయిన వెంకటేష్, మరిపెల్లి రాములు, మారుపాక మల్లేష్,భాషబోయిన ఎల్లయ్య, బోయిన పెద్దలు,సుదగాని రమేష్, భాషబోయిన ఐలయ్య, నెమ్మని బిక్షం,బెజ్జంకి బిక్షం, జంజిరాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి దాడిని ఖండించాలి




**ప్రజాపక్షం/ఆలేరు :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి గుండాలు మద్యం మత్తులో కత్తులతో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటి సమావేశం నిర్వహించారు. దాడిచేసిన వారిని అరెస్టు చేసి వెంటనే శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు, రాజ్ కుమార్, పుట్టల శ్రీరామ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

**ప్రజాపక్షం / ఆలేరు :** జాతీయ అవార్డు పొందిన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన గొంగిడి మహేందర్ రెడ్డిని గురువారం మాజీ సీఎం కెసిఆర్ అభినందించి షీల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ ఇండియాలో 540 డిసిసిబి చైర్మన్‌లలో ఐదుగురికి అవార్డు రావడం గొప్ప అందులో ఒకరిగా మహేందర్ రెడ్డికి రావడం సంతోషకరమని అన్నారు. గతంలో నష్టాల్లో ఉన్న నల్లగొండ డిసిసి బ్యాంకును మంచి లాభాల్లోకి తీసుకువచ్చిన మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట పిఎసిఎస్ చైర్మన్ ఇమిడి రామ్ రెడ్డి, ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన నాయకులు



**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** నామినేషన్ సందర్భంగా ఈటల రాజేందర్‌కు మద్దతుగా భువనగిరి నుండి మల్కాజ్గిరికి నాయకులు గురువారం వెళ్లారు. షామీర్పేటలోని ఈటెల రాజేందర్ ఇంటి వద్ద నుండి మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి గెలుపు కోసం నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘ అధ్యక్షుడు బండారి నారాయణ ముదిరాజ్, పద్మశాలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ బోనగిరి శ్రీనివాస్ నేత, దిడ్డికాడి వెంకటేష్ ముదిరాజ్, రిటైర్డ్ ఎస్ఐ బర్ల పోచయ్య ముదిరాజ్, పవన్ ముదిరాజ్, అసలు తెలంగాణవాదుల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం డిఈఓ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, నోడల్ అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతులు ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పోలింగ్ తేదిలోపున పూర్తి చేయాలని, పాఠశాలల యొక్క కరెంటు బిల్లులను పాఠశాలల నిధుల ద్వారా చెల్లించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలని పోలింగ్ బూత్‌లు ఉన్న పాఠశాలల్లో ర్యాంపులు, కరెంటు, టాయిలెట్స్ వంటి వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంఈఓలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు అత్యవసరమైన చిన్న చిన్న పనులు పూర్తి అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు చరవాణిలో యాప్‌ను డౌన్లోడ్ చేసుకోని పని పురోగతిని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, ప్రతి రోజు పోటోలను కూడా యాప్‌లో పెటటాలని సూచించారు. పాఠశాలలకు 23వ తేదీ నుండి సెలవులు ఉన్నందున పోలింగ్ కేంద్రాల ఉన్న పాఠశాలల తాళాలను పంచాయతీ కార్యదర్శిలకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఈఓ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గెలుపునకు ప్రచారం

**ప్రజాపక్షం / రామన్నపేట:** మండల కేంద్రంలో బిజెపి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు,మాజీ ఎంపిటిసి, సింగల్‌విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ బిజెపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము యాదయ్య, సింగం లింగయ్య, కట్కూరి భిక్షపతి, కూనూరు సుధాకర్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మ ణ్, కొడారి వెంకటేష్, సుర్వి హరిబాబు, గుండాల అంజన్న, గుంటోజు కృష్ణమాచారి, కడగంచి జంగయ్య, కానుకుర్తి అంజయ్య, దోగిపర్తి భాస్కర్, చిన్నపాక స్వామి, బీరప్ప, శ్రీనివాస్, సుదర్శన్, రాము, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరికలు

**ప్రజాపక్షం / బొమ్మలరామారం :** మండలంలోని మర్యాల గ్రామ బిఆర్ఎస్ ఎంపిటిసి అనిత కావ్య ఈశ్వర్ గౌడ్ బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో గురువారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. భువనగిరి గడ్డ మీద ఎగిరేది బిజెపి జెండా నేనని వారు ధీమావ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కిర్ రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిమ్ముల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీర గణేష్, వినోద్ నాయక్, గోపాల్, రవిశంకర్, నరేష్ చారి, ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం / సూర్యాపేట కలెక్టరేట్:** ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, డిసెబుల్డ్ విద్యార్థి విద్యార్థులకు 2024–25 సంవత్సరానికి ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్‌లో శిక్షణ కల్పించేందుకు జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె లత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఈ పాస్ వెబ్ సైట్ల్ ఈనెల 27లోగా దరఖాస్తు చేసుకోని కలెక్టరేట్ కార్యాయంలోని ఐడిఓసి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మే 8నలోపు ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి



**ప్రజాపక్షం / భూదాన్ పోచంపల్లి:** భువనగిరి జిల్లా కేంద్రంలోని గురుకుల విద్యాలయంలో గత 14వ తేదీన ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఐదు రోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందిన చిన్న లచ్చి ప్రశాంత్(12) కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బిజెపి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నెం శివకుమార్ మాట్లాడుతూ హాస్టల్ అధికారులు, ప్రిన్సిపల్, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని వెంటనే వారిపై చర్యలు తీసుకుని విధుల నుంచి సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్ర కటించాలని డిమాండ్ చేశారు. అనంతరం బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు బాలుడి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు గంజి బసవలిం గం, మండల అధ్యక్షుడు రాజు యాదవ్, టౌన్ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, ప్రధాన కార్యదర్శి ప్రభాక ర్, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు చేరాల లింగ య్య, తండ రమేష్, యువ మోర్చా అధ్యక్షులు బడు గు శ్రీకాంత్, వంగూరి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పోరుగడ్డ భువనగిరిలో సిపిఎం గెలుపు ఖాయం

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




**ప్రజాపక్షం / తిరుమలగిరి:** భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారసుడు, సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలుపు ఖాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులైన రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం, భీమ్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి, మల్లు వెంకట నర్సింహ్మారెడ్డి, తోట్ల మల్సూర్‌ల వారసుడు సిపిఎం ఎంపి అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న జహంగీర్‌ను ప్రజలు, వామపక్ష వాదులు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. త్యాగాలకు పునీతమైన తుంగతుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన పదేళ్ళల్లో దళిత, గిరిజనులు, మహిళలపై దాడులు భారీగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపా అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని చెప్పారు. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒకటై ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, కోట రమేష్, సత్యం, రజిత, వజ్జె శ్రీనివాస్, లింగయ్య, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చండూరు ఎంపిపిగా వైస్ ఎంపిపి అవ్వారు గీత శ్రీనివాస్



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు వైస్ ఎంపిపి అవ్వారు గీతశ్రీనివాస్ గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించారు. పై అధికారుల ఉత్తర్వుల మేరకు ఆమే బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపిపిగా ఉన్న పల్లె కళ్యాణీ రవికుమార్ రాజీనామ చేయడంతో ఎంపిపి స్థానం ఖాళీగా ఉంది. ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించిన అవ్వారు గీత శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కర్నాటి వెంకటేశం, ఉడుతపల్లి ఎంపిటిసి కావలి మంగమ్మ , బండారు చంద్రయ్య, పున్న కిశోర్,చెరుపల్లి కృష్ణ, పున్న ఆనంద్, చిరువేరు అయోధ్య, జూలూరు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గౌడ్‌కు జిఒ కాపీ

**ప్రజాపక్షం / మర్రిగూడ:** అవిశ్వాసంతో ఖాళీగా ఉన్న మర్రిగూడ ఎంపిపి పదవిని వైస్ ఎంపిపిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కట్కూరి వెంకటేష్ గౌడ్‌కు జిల్లా ఉన్నతాధికారుల నుండి మంగళవారం సాయంత్రం జీవో కాపీ మండల పరిషత్తు కార్యాలయానికి చేరటంతో గురువారం ఇంచార్జీ ఎంపిపిగా ఎంపిపి మందిరంలో కుర్చీపై ఆసీనులయ్యారు. కార్యక్రమములో జెడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి అనంతుల రాజు గౌడ్, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు నల్లా యాదయ్య గౌడ్, ఊరిపక్క నాగేష్, ఆయిల్ నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కూలర్ల బహూకరణ

**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** న్యాయవాది తడకమళ్ల రామరంగారావు మనవరాళ్లు వేదక్ష శ్రీవాత్సవ, నందిత చైతన్యశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకోని గురువారం ఫెయిత్ బంజారా ఆశ్రమానికి రెండు వాటర్ కూలర్స్‌ను అందచేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఎండలు తీవ్ర రూపం దాల్చినందున ఆశ్రమ చిన్నారులు అనారోగ్యాల బారిన పడకుండా మానవతా దృక్పదంతో తనవంతు బాధ్యతగా రెండు కూలర్లను అందించడం జరిగిందన్నారు. ఆశ్రమ నిర్వాహకులు, సామాజిక వేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ దాత రంగారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమాబాయి, గార్లపాటి ఉదయ్‌కిరణ్, హిమబిందు, ఆశ్రమ చిన్నారులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతన అవసరం

**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు మిట్టపల్లి వెంకటేష్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని చిల్లాపురం గ్రామంలో గల శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణం అనంతరం సుమారు 1500 మంది భక్తులకు ఆయన అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు అప్పారావు, సాతునూరి అప్పారావు, అంజయ్య, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జానపాటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, మల్లికంటి రేణుబాబు, పట్టణ రైస్ మిల్లర్లు గుడిపాటి నవీన్, లకుమారపు వరుణ్, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరాముడి పట్టాభిషేకం

**ప్రజాపక్షం / సూర్యాపేట:** జిల్లా కంద్రంలోని వేదాంత భజన మందిరంలో గురువారం సీతారాముల పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింగచార్యులు, రాఘవాచార్యులు సీతమ్మను రావణాసురుడు ఎత్తుకెళ్లి లంకలో బందించి ఆమె పడిన కష్టాల గురించి, సీతాదేవిని వెతుక్కుంటూ రాములు పడిన కష్టాల గురించి, వారికి సహాయం చేసిన హనుమంతును గుర్తించి భక్తులకు వివరించారు. రాత్రి ఉత్సవ విగ్రహాలను పూర వీధుల్లో డిజేలు, కోలాటాలతో పూర వీధుల్లో వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్ర అనంతరం దేవాలయంలో ఊంజల్ సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజ్, కోశాధికారి సామా అశోక్, షిలా శంకర్, సామా సుమన్, జక్కుల గిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ఆగని వలసలు



**ప్రజాపక్షం / నందికొండ:** నాగార్జున సాగర్ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది చేరికలపర్వం కొనసాగుతూనే ఇప్పటికే నియోజకవర్గంలో ముఖ్య నాయకులు కారు దిగి చేయి పట్టుకోవడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. శుక్రవారం మరో ముఖ్య బిఆర్ఎస్ నాయకుడు తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ అంగోతు భగవాన్ నాయక్ బిఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి నివాసంలో అతని సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. టిపిసిసి సెక్రటరి కర్నాటి లింగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బి కల్వర్టుపై ఇల్లు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** కోదాడ జడ్చర్ల రహదారిపై కల్వర్టుపై ఇల్లు నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు బసవోజు అశోక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు రెమడాల పరుశురాములు కోరారు. గురావురం ఎంపిడిఒకు వారు ఫిర్యాదు చేసి మాట్లాడారు కోదాడ జడ్చర్ల రహదారిపై అవంతీపురం గ్రామం వద్ద ఆర్‌అండ్‌బీ కల్వర్టును గ్రామానికి చెందని దాసరి మంగమ్మ ఆక్రమించుకొని రేకుల షెడ్డు నిర్మించుకుందని తెలిపారు. ఆ షెడ్డు వెనకాలే తన రెండు గుంటల భూమి ఉందని 2021లో కొనుగోలు చేశానని తెలిపారు. ముందు భాగంలో ఆర్‌అండ్‌బీ కల్వర్టు ఉండగా దానిపై నుంచే రాకపోకలు జరుగుతున్నాయని ఆ కల్వర్టును ఆక్రమించుకోని అక్రమ నిర్మాణం చేశారన్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, పంచాయతీ కార్యదర్శి, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా షెడ్ తొలగించాలని ఆదేశించారని తెలిపారు. అక్రమ కట్టడాన్ని తొలగించకుండా ఈ గ్రామ ఎంపిటీసీ భర్త సురేష్ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తన ప్లాట్ వద్ద కూడా రాకుండా బెదిరిస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్డును తొలగించి ఆర్‌అండ్‌బీ కల్వర్టును కాపాడడంతోపాటు తనకు న్యాయం చేయాలని కోరారు.

## ఐకెపి సెంటర్లో 36 బస్తాల ధాన్యం మాయం

**ప్రజాపక్షం / శాలిగౌరారం:** నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని భైరవుని బండ గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోల్లు చేస్తున్నారు.ఇదే గ్రామానికి చెందిన ఏమిరెడ్డి నర్సిరెడ్డి (లింగారెడ్డి) తన పొలంలో పండించిన 259 బస్తాల ధాన్యాన్ని బుధవారం సాయంత్రం హమాలీలు కాంటవేశారు. సాయంత్రం కావడంతో ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఉదయం వచ్చి ధాన్యం బస్తాలను లెక్క పెట్టుకుంటామని సంబంధిత రైతుకు చెప్పడంతో ఆ రైతు అక్కడి నుండి వెళ్లిపోయాడు. మరుసటి రోజు అనగా గురువారం రోజు ఉదయం సెంటర్ నిర్వాహకులు లెక్క పెట్టగ 223 బస్తాలు ఉన్నాయని రైతుకు తెలియజేశారు. బుధవారం సాయంత్రం 259 బస్తాలకు కాంటవేశామని హమాలీలు చెప్పారని ఆ రైతు సెంటర్ నిర్వాహకులకు తెలిపాడు.36 బస్తాల ధాన్యం పోయినట్టుగా సెంటర్ నిర్వాహకులు గుర్తించడంతో రైతు లబోదిబోమన్నాడు.ఈ విషయంపై ఐకెపి సెంటర్ నిర్వాహకులు బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాములోరి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**ప్రజాపక్షం / కొండమల్లేపల్లి:** శ్రీ సీతారాములోరి ఆశీస్సులు సకల జనులందరిపై ఉండాలని మాజీ మంత్రి కుందూరి జానారెడ్డి అన్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కళ్యాణంను తిలకించడం వలన ప్రతి మనిషి జన్మ ధన్యం అవుతుందని అన్నారు. ధర్మానికి కట్టుబడి ఉన్న శ్రీరాముని మార్గమును ప్రతి ఒక్కరు అనుసరించాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు జానా రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దూదిపాలరేఖ శ్రీధర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎం.ఎ. సిరాజ్‌ఖాన్, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, మంగ్యనాయక్, నీల లక్ష్మయ్య, కోట్ల జగదీష్, అందుగుల లింగయ్య, వరికుప్పల శ్రీను, మురళి, జయశంకర్, నరేందర్, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం / నాంపల్లి:** సమయ పాలన పాటించకుండా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాఠశాలకు సమయం ముగియకముందే తాళం వేసి వేలుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తీరు మారాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. గురువారం నాంపల్లి మండలం వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాంపల్లి కమిటి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ వడ్డేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఉదయం 11.40కే తాళం వేసి వెలుతున్న ఉపాధ్యాయుల తీరుకు నిరసనగా విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు నిరసన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయుడు భాస్కర్‌లు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్, ఎంఈవోల అనుమతి తీసుకోకుండా ఒంటిపూట బడులకు హాజరై 11.40కే పాఠశాలకు తాళం వేయడం జరిగింది. ఇట్టి విషయమై ప్రధానోపాధ్యాయులను ఫోన్‌లో సంప్రదించగా పై అధికారులు చెప్పిన విధంగానే మేము చేశామని తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి డిఈవో, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం / భూదాన్ పోచంపల్లి:**రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎంపీ ఫౌండేషన్ కన్వీనర్ వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల హాస్టల్లో ఫుడ్ పాయిజన్‌కు గురై 6వ తరగతి చదువుచున్న విద్యార్థి సీహెచ్ ప్రశాంత్(12) గత ఆరు రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయని, ఆయన ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. గురువారం పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామంలో మృతుడు ప్రశాంత్ తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న రాత్రి హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ఇప్పటివరకు 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, భువనగిరి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన తెలంగాణా రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 982 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల గురుకుల పాఠశాలల్లో దాదాపు 5,58,923 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. కొన్ని గురుకులాల దుస్థితి, విద్యార్థుల పరిస్థితి మరీ దయనీయమైన స్థితిలో ఉన్నాయని అట్టహాసంగా గురుకులాలు ఏర్పాటు చేయడం, ఉన్న వాటిని జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం చేసారు. కానీ ఉపాధ్యాయులను నియమించే ప్రక్రియను, మౌలిక వసతుల కల్పనను గాలికి వదిలి వేసారని ఆయన ఆరోపించారు. అత్యధిక శాతం గురుకులాలు ప్రైవేటు భవనాలలో కొన్ని జిల్లాల్లో రెండు మూడు గురుకులాలు ఒకే భవనంలో నిర్వహిస్తున్నారని, వసతుల విషయంలో కానీ భోజన విషయంలో కానీ నిర్ణయించిన ప్రమాణాలు పాటించకుండా రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది విద్యార్థులు అస్వస్థకు గురైన వారు కొందరైతే, కొంత మంది ప్రాణాలు విడిచిన వారు ఉన్నారని ఆయన అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల అన్ని రకాలుగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వం నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు బడ్జెట్ ను పెంచాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో అనుసరించాల్సిన ప్రమాణాలపై నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించాలని, అవి ఖచ్చితంగా అమలు అయ్యేలా తగిన పర్యవేక్షణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, ప్రత్యేక కమిషన్‌ను వేసి గురుకుల పాఠశాలల తీరును పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, సామాజిక ఉద్యమ నాయకురాలు బుద్ధుల సునీతలు ఉన్నారు.

## శిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం / గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం భవ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ శ్యాంశెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్న హారతి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఆలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదాంతం లక్ష్మీ కరుణాకర్, శ్యాంశెట్టి శ్రీనివాస్, సతీష్, శార్వాణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి దాడిని ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం / దేవరకొండ:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబివిపి గుండాలు మద్యం మత్తులో కత్తులతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం విద్యార్థి సంఘం ఎన్నికల్లో లెఫ్ట్ కూటమి విద్యార్థి సంఘం గెలుపొందిన నేపథ్యంలో జీర్ణించుకోలేని ఏబివిపి గుండాలు విద్యార్థి సంఘం అధ్యక్షులు ఎండి లతీక్ అహ్మద్, యూనియన్ సెక్రటరీ కృప, జార్జ్ తదితరులపై దాడి చేశారని మహిళలను దుర్భాషలాడారని విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించలేని వారు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులపై దాడులకు దిగడం సిగ్గుచేటని అన్నారు. ఈ హింసను తీవ్రంగా ఖండిస్తూ పోలీసులు సంబంధిత దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్, ఆంజనేయులు, మనోహర్, సిద్దార్ధ, వంశీ, శ్రీశైలం పాల్గొన్నారు.

## జహంగీర్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం / చండూరు:** పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ్య గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నెర్మట గ్రామంలో సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుంజయ్యగౌడ్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి కేంద్ర బిందువైన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎర్రజెండా ప్రాతినిధ్యం ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే కమ్యూనిస్టు పార్టీకి అత్యధిక ఓట్లువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఈరటి వెంకన్న, నారపాక శంకరయ్య, బొమ్మరగోని యాదయ్య, బల్లెం స్వామి,బుర్కల అంజయ్య,లక్ష్మమ్మ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అని పిలిచి..



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రుణమాఫీపై సమావేశం నిర్వహిస్తున్నామని మహిళా సంఘాలను పిలిపించడంతో వారు కార్యక్రమానికి తరలి రాగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారని మహిళలు వాపోయారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సంఘాల మహిళలు మాట్లాడుతూ మెప్మా డైరెక్టర్ కరుణాకర్ తమకు ప్రభుత్వం ద్వారా కొత్త రుణాలు మంజూరు చేయిస్తామని, రుణ మాఫీపై మాట్లాడతామని సమావేశానికి రమ్మని పిలిపించారని ఈ సమావేశానికి కలెక్టర్ కూడా హాజరు అవుతారని తెలుపటంతో తమ సంఘ సభ్యుల తో సమావేశానికి హాజరయ్యామని తీరా సమావేశంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణ మాఫీ పై మాట్లాడతామని రమ్మని చెప్పి ఓటు హక్కు అవగాహన కార్యక్రమం ఏమిటని మహిళలు అసహనానికి గురై నిందిస్తూ సమావేశం నుండి వెళ్లిపోయారు.

# మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు
# ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి





## బిజెపి హయాంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు పెనుముప్పు
### కోదాడలో కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి ఉత్తమ్

**ప్రజాపక్షం / కోదాడ:** దేశంలో పది సంవత్సరాలుగా అరాచక పాలన చేస్తున్న బిజెపి నేతృత్వంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజాస్వామ్య శక్తులంతా ఏకం కావాలని, బిజెపి హయాంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు విఘాతం కలిగిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నా రు. గురువారం కోదాడలోని కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులతో సహా ప్రజా సంఘాలు, మత తత్వ బిజెపి ఓడించేందుకు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ విడతలో బిజెపి గెలిస్తే అన్ని వర్గాలకు ఆమోద్యయోగ్యమైన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రమాదం పొంచి ఉందని, ఈ దృష్పరమణాన్ని అడ్డుకునేందుకు దేశంలోని అన్ని శక్తులు ఏకమై మతతత్వ బిజెపిని ఓడించేందుకు కంకణబద్ధులై కావాలన్నారు. తాను, పద్మావతి గత 30 సంవత్సరాలుగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో అభివృద్ధికి అంకితమైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రెండు నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్నపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఉనికికే భంగం కలిగేంచేందుకు కుట్ర పన్నుతున్న బిజెపిని ఓడించేందుకు కమ్యూనిస్టులతో పాటు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని అన్నారు. రాజ్యాంగంలోని లౌకికవాదం అనే పదాన్ని తొలగించేందుకు మతతత్వ బిజెపి ప్రయత్నం చేస్తుందని, అందుకే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కుందురు జానారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కుందురు రఘువీర్‌రెడ్డి, కోదాడ ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ చందర్‌రావు, డిసిసిబి అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు, లక్ష్మి నారాయణరెడ్డి, జయవీర్‌రెడ్డి, వంగవీటి రామారావు, సామినేని ప్రమీల, కృష్ణకుమారి, చుండూరు ప్రసాద్, కొణతం ఉమా తదితరులు పాల్గొన్నారు.



# రఘుబాబు కారు ప్రమాదంలో బిఆర్‌ఎస్ నేత మృతి

## జిల్లా కేంద్రంలో అంతిమయాత్ర
### నివాళులర్పించిన శాసన మండలి చైర్మన్ గుత్తా, మాజీ మంత్రి గుంటకండ్ల

**ప్రజాపక్షం / నల్లగొండ ప్రతినిధి:** బిఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు (49) కారు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న దత్త సాయి వెంచర్‌కు రోజులాగే వెళ్లే క్రమంలో తన ద్విచక్ర వాహనాన్ని యూటర్న్ తీసుకునే సమయంలో హైదరాబాద్ నుంచి గుంటూరుకు వెళ్తున్న ప్రముఖ సినీ నటుడు గిరిబాబు కుమారుడు కమిడియన్ నటుడు రఘుబాబు నడుపుతున్న బీఎం డబ్ల్యూ కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో జనార్ధన్‌రావు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై మృతుడి సతీమణి సంధినేని నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టు టౌన్ ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. ఆయనకు భార్య సంధినేని నాగమణి(గృహిణి )కూతురు సంధినేని ఝాన్సీ(23), హైదరాబాద్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. కుమారుడు సంధినేని భరత్ కుమార్( 20)బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అయితే స్వయంగా కారు నడుపుతూ ప్రమాదానికి కారకులైన రఘుబాబు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు. ఆయనకు స్టేషన్ బెయిల్‌ను మంజూరు చేయగా ఆయన తిరిగి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు.

**భౌతికకాయం వద్ద ప్రముఖుల నివాళి...**

బిఆర్‌ఎస్ నేత జనార్ధన్‌రావు పార్థివదేహాన్ని పట్టణంలోని పానగల్ రోడ్డులో గల శ్రీనగర్ కాలనీలో ఉంచారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రద్ధాంజలి ఘటించినవారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఎ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నకిరేకల్ ఎంఎల్‌ఎ వేముల వీరేశం, మాజీ ఎంఎల్‌ఎ కంచర్ల భూపాల్ రెడ్డి,బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనార్ధన్ రావు మరణం బిఆర్‌ఎస్‌కు తీరని లోటని, గొప్ప నాయకుడిని కోల్పోయమని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమం సమర్ధవంతంగా నిస్వార్ధంగా పనిచేసే గొప్ప నాయకుడని ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

**కడసారి చూపుకు తరలివచ్చిన ప్రజానీకం..**

బిఆర్‌ఎస్ నాయకులు సంధినేని జనార్ధన్ రావు అంతిమయాత్ర పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని తన ఇంటి నుంచి రామగిరి, గడియారం, హైదరాబాద్ రోడ్డు గుండా సాగిఐటీ టవర్ వద్ద గల శాంతి ధామంలో కుమారుడు భరత్ కుమార్ చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేశారు.అంతిమయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కడసారి చూసుకోవడానికి ఎర్రటి ఎండలో ప్రజలు తరలి వచ్చారు. అంతిమయాత్రలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోన విష్ణువర్ధన్ రావు, కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, మాలె శరణ్య రెడ్డి, రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, కరీం పాషా, చిట్ల వెంకటేశం, అభిమన్యు శ్రీనివాస్, బకరం వెంకన్న, కొండూరు సత్యానారాయణ, ఆలకుంట నాగరత్నం రాజు , భువనగిరి దేవేందర్, కట్ట వెంకటరెడ్డి, కౌకూరి వీరాచారి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## రాయి సైదులు మృతి సిపిఎంకి తీరనిలోటు

**ప్రజాపక్షం / మునగాల:** రాయి సైదులు మృతి సిపిఎంకి తీరని లోటు అని సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య అన్నారు. గురువారం రాయి సైదులు అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు సైదులు మృతదేహంపై ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. రాయి సైదులు నేలమర్రి గ్రామంలో చిన్నతనం నుండి సిపిఎంలో చురుకైన పాత్ర పోషించాడని అన్నారు. సైదులు కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్, బచ్చలకూర సుధాకర్, జలగం జీడయ్య, సికిందర్, గోవర్ధన్, రాములు, వెంకటరత్నం, గురవయ్య, రాజశేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి వేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ మార్కండేయ దేవాలయ కమిటి చైర్మన్ కోట రఘునందన్, శ్రీ శివాలయ కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి రూ. 1,20,000లతో ఆలయానికి రంగుల వేయించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రూ. 50వేలతో కళ్యాణ మండపం చుట్టూ గ్రిల్స్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరమల్ల నాగరాజు, చత్రపతి, గిరి, చంద్రమౌళి, శివ, శేఖర్, కోటేశ్వర్, గోవర్ధన్, యాదయ్య పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్, హత్యాచార కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష...

**ప్రజాపక్షం/డిండి:** మైనర్ బాలికను కిడ్నాప్ చేసి హత్యాచారం చేసిన వ్యక్తికి 20 ఏళ్ళ జైలు శిక్షతో పాటు 53వేల జరిమానా కోర్టు తీర్పులో వెల్లడించినట్లు డిండి ఎస్ఐ బి. రాజు తెలిపారు. మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన ఘటనలో అంగోతు వినోద్ తండ్రి దస్రు వృత్తి మెడికల్ విక్రయదారుడు చారగొండ మండలం మర్రిపల్లి తండా నివాసికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 53వేల జరిమాన గురువారం కోర్టు తుది తీర్పును వెల్లడించింది. క్రైమ్ నెంబర్ 54/2022 అండర్ సెక్షన్ 363, 506, 376, పోస్కో కేసు 7/6/2022లో నమోదైందని కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన సిఐ పరశురాం, విచారన పర్యావేక్షణ అధికారిగా సిఐ సురేష్ వ్యవహరించగా గురువారం కోర్టు తుది తీర్పును వెల్లడించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## ఆలేరులో ఇంటింటికి సిపిఎం

**ప్రజాపక్ష / ఆలేరు :** ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో పలు కాలనీలో ప్రజా సమస్యలను పరిశీలించారు. సమస్యలు పరిష్కరించాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జాంగిర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఘనగన మల్లేష్, తాళ్లపల్లి గణేష్, వడ్డెమాను విప్లవ్, బాలరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.